Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..








epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 59 | హైదరాబాద్ | 21 గురువారం నవంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-


## పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే

# నొప్పెందుకు




అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

రుణమాఫీపై చర్చ చేద్దామా

నీవెంత అభివృద్ధి చేశావో..నేనెంత చేశానో చర్చిద్దాం

స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం

కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా

రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్

అందిరి లెక్కలు తీస్తున్నాం...అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం

వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు

**వేములవాడ,నవంబర్20(తెలంగాణవీణ):**

ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.

వివరాలు 2లో



## జైశంకర్ అనుభవజ్ఞుడైన

# దౌత్యవేత్త మాత్రమే కాదు

ప్రపంచంలో భారతదేశం పాత్రను బలోపేతానికి గణనీయమైన కృషి

ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రశంసలు

**న్యూఢిల్లీ, నవంబర్20(తెలంగాణవీణ):**

బ్రెజిల్‌లో జరుగుతున్న జీ20 సదస్సులో ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. భారత విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య జరిగిన భేటీలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది.

వివరాలు 2లో


## గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన

# హామీలు

హిమాచల్ సర్కార్ తీరుపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,నవంబర్20(తెలంగాణవీణ):**

గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. చేతికందినన్ని అప్పులు చేయడం.. ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు.. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయలేక, గంజాయి కూడా అమ్ముకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు.



## ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు

# అడ్డాగా మారింది..

కేంద్ర హెూంమంత్రిపై ఢిల్లీ సీఎం ఫైర్

ఢిల్లీ నగరం గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారిందని ఢిల్లీ సీఎం అతిశీ అన్నారు. ఢిల్లీ లా అండ్ ఆర్డర్‌ను చేతిలో పెట్టుకుని కేంద్రం ఏం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ఇటీవల ఢిల్లీలో హత్యకు గురైన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన అతిశీ.. కేంద్ర మంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.ఇటీవల సుందర్‌నగరిలో ఇద్దరు యువకులు ఓ మహిళను వేధిస్తుండగా ఆమె కుటుంబీకులు, బంధువులు మందలించి పంపించారని, అది మనసులో పెట్టుకున్న ఆ ఇద్దరు యువకులు తిరిగి కత్తులతో వచ్చి దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలో 28 ఏళ్ల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని అతిశీ వెల్లడించారు. ఇవాళ మృతుడి కుటుంబాన్ని కలిసిన ఆమె రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు రాజధానిగా మారిందని, నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయిందని అన్నారు. నేరస్థులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నుంచి తాను ఓ విషయం తెలుసుకోవాలని అనుకుంటున్నానని, ఢిల్లీ శాంతిభద్రతల బాధ్యత ఆయన చేతుల్లో పెట్టుకుని ఏం చేస్తున్నారని అతిశీ ప్రశ్నించారు. ఆయనకు ఎన్నికల ప్రచారం మీద ఉన్న ధ్యాస ఢిల్లీలో శాంతిభద్రతలపై లేదని విమర్శించారు.



## బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే

# ధైర్యం ఉందా

దమ్ముంటే ఆర్థికస్థితిపై తనతో చర్చ చేయాలి

సిఎం రేవంత్‌కు మాజీ పిసిసి చీఫ్ పొన్నాల సవాల్




**హైదరాబాద్,నవంబర్20(తెలంగాణవీణ):**

అసెంబ్లీలో బీఆర్ఎస్ ను ఎదుర్కొనే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై తనతో చర్చకు రావాలని సీఎం రేవంత్ కు ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను తిట్టి పోయడం రేవంత్ రెడ్డికి సంబరమా అని ప్రశ్నించారు. రేవంత్ తీరుపై అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అయితే వేదిక ఏదైనా సీఎం రేవంత్ రెడ్డి తీరు మాత్రం మారటం లేదని.. చివరకు అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఆయన ఇలాగే మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే భూగర్భ జలాలు పెరిగాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలోనే పంట దిగుబడి సైతం పెరిగిందని పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద రేవంత్ కు అసలు అవగాహన ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం అని అభివర్ణించారు. ఆయన్ని అంతం చేయడం సీఎం రేవంత్ వల్ల అవుతుందా? అని మండిపడ్డారు. రేవంత్ లాంటి వాళ్ళు ఎంతో మంది వస్తారు.. పోతారు. బీఆర్ఎస్ మాత్రం అలానే ఉంటుందన్నారు. వరంగల్ లో కాళోజీ కళా క్షేత్రం కేసీఆర్ ప్రభుత్వ హయంలోనే నిర్మాణం అయిందన్నారు. ఆ క్రెడిట్ తీసుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలంటూ చరకలం టించారు. అయితే కేసీఆర్ మొక్క కాదు.. కానీ రేవంతే మొక్క అని ఆయన స్పష్టం చేశారు. అలాంటి మొక్కను వేళ్ళతో పీకేసే రోజు త్వరలోనే వస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ హై కమాండ్ నియమిస్తే వద్దన్నామా? తీసేస్తే కూడా వద్దనమని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పష్టం చేశారు.

## విద్యాశాఖ మంత్రిగా లిండాను నియమించిన ట్రంప్

**న్యూయార్క్:నవంబర్20(తెలంగాణవీణ)**



అమెరికా విద్యాశాఖ మంత్రిగా వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్మెంట్ సహ వ్యవస్థాపకురాలు లిండా మెక్‌మహన్‌ను దేశాధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ నియమించారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా చేసిన సమయంలో.. చిన్న తరహా వాణిజ్య శాఖకు మెక్‌మహన్ పనిచేశారు. ట్రంప్ ఎన్నికల ప్రచారం కోసం ఆమె మిలియన్ల డాలర్లు విరాళం ఇచ్చారు. ట్రుత్ సోషల్ మీడియాలో లిండా ఓ పోస్టు చేశారు. దశాబ్దాల తన నాయకత్వ అనుభవాన్ని.. విద్య, వ్యాణిజ్య వృద్ధి కోసం వాడనున్నట్లు ఆమె చెప్పారు. రాబోయే తరానికి చెందిన అమెరికా విద్యార్థులను, కార్యకర్తలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో విద్యాశాఖను ట్రంప్ తీవ్రంగా విమర్శించారు.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ధాన్యం సేకరణలో ఏటా దగా !

ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది. కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్దతి ఇక మరింత కృంగదీస్తోంది.ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళ్లు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు. దేశంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇటీవల బియ్యం ధరలు మళ్లీ పెరిగాయి. సన్నబియ్యం ధరలు ఏకంగా 68కి చేరువయ్యాయి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యాయసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రం పై అన్ని రాష్ట్రాలు కలసి ఒత్తిడి తేవాలి. జాతీయ పంటల విధానం కోసం పోరాడాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటు న్నారే తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపింది. అయితే ఇందులో ఎవరిది తప్పు..ఎవరిది కరెక్ట్ అన్నది తేల్చాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉండడం వల్ల ధాన్యం సేకరణలో మార్పులు చోటు చేసుకోవడం లేదు. రాష్ట్రాలుతమ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నాయని కేంద్ర అధికారులు చెబుతున్నారు. జాతీయవిధానం కావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం ఇకముందు తగదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. అనేకచోట్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేస్తున్నారు. పలు జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, పత్తి తదితర పంటలు సాగయ్యాయి. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, సరిపడా నీటితడులు అందడంతో దిగు బడులు ఆశాజనకంగానే కనిపిస్తు న్నాయి. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగంపంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదు. . ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చివరి నిముషంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగింది. దీనికి ముందు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తనను తాను రాష్ట్రపతి ప్రబోవోకు పరిచయం చేసుకున్నారు. అయితే దీని తర్వాత అధ్యక్షుడు ప్రబోవో ఇచ్చిన సమాధానం భారత విదేశాంగ మంత్రి అంతర్జాతీయ గుర్తింపును బహిర్గతం చేసింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటోకి తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు, ప్రెసిడెంట్ ప్రబోవో ఇలా బదులిచ్చారు, "మీరు నాకు తెలుసు, మీరు ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందారు." దీనిపై ఎస్.జైశంకర్ రాష్ట్రపతికి తల వంచుకుని సంతోషంగా పలకరించారు. జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు, భారతదేశ విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశం ప్రపంచ పాత్రను బలోపేతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు.ఇదిలావుంటే, ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇందులో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న జి20 సదస్సు సందర్భంగా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలవడం ఆనందంగా ఉందని ప్రధాని మోదీ రాశారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైనదన్నారు. వాణిజ్యం, భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా ఇతర రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఇద్దరు నేతలు చర్చలు జరిపారు.

## పూర్ణకుంభంతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

తెలంగాణవీణ న్యూస్ ముస్తాబాద్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న దర్శనానికి ముందు రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ధర్మగుండం వద్ద 76 కోట్ల ఆలయ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి, పూజా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం స్థల పురాణాన్ని పురోహితులు వివరించారు. అనంతరం దేవాలయ అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వివరించారు. ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలోని శ్రీ లక్ష్మి గణపతి స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారు వద్ద అర్చన, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అభిషేకం వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ముఖ్యమంత్రి, మంత్రిలకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు.





## శ్రీ శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి టి.హరీష్ రావు

తెలంగాణవీణ న్యూస్ ప్రతినిధి చిన్నచింతకుంట మహబూబ్ నగర్.

కలియుగ దైవం శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతి రూపమైన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు మాజీ మంత్రి ప్రతిపక్ష నాయకుడు టి.హరీష్ రావు మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం వద్దకు చేరుకున్న హరీష్ రావు కు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుబాణాసంచాలు కలుస్తూ భారీ ఎత్తున స్వాగతం పలికారు. హరీష్ రావు కార్యకర్తలకు అభివాదం చేస్తూ శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం మెట్ల ఎక్కి కురుమూర్తిస్వామిని దర్శించుకున్నారు.అనంతరం స్వామివారి ఉద్దాలను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పండి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు వీరి వెంట దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి,గువ్వల బాలరాజు,బి.ఆర్.ఎస్ నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,రజని సాయి చంద్,ఎర్రోళ్ల శ్రీనివాస్,మండల అధ్యక్షుడు కోట రాములు,మాజీ ఎంపిపి హర్షవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంఅజయ్ కుమార్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

### కెసిఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్

### అరెకపూడి గాంధీ రాజీనామా చేసి గెలవాలి: శంభీపూర్ రాజు

హైదరాబాద్,నవంబర్20(తెలంగాణవీణ):

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనం హైదరాబాద్‌లో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిందని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. చరిత్రలో కేసీఆర్‌ను తిట్టిన వారు ఎవరు కూడా బాగుపడలేదన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి.. గాంధీ పేరుపెట్టుకున్న గాడ్సే అని శంబిపూర్ రాజు అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన గాంధీ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ తరుపున పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా శంబిపూర్ రాజు మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకొంటున్నారని ఎద్దేవ చేశారు. ఏం సాధించారని, ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకొంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్సీ అన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ,
లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## ఏబీవీపీ ఉస్మానియ యూనివర్సిటీ ఆధ్వర్యములో సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కి సి హాస్టల్ మరియు మేస్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం..

**తెలంగాణ వీణ/ఓయూ:**


కొండంత ఆశతో ఉస్మానియా యూనివర్సిటీ లో సీట్ పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారు,మెరుగైన విద్యాభ్యాసం ,మౌలిక వసతులు కల్పించ వలసిన ఉస్మానియా అధికారులు విద్యార్థుల సమస్యలు పాటించుకోకపోవడం బాధాకరం.వెంటనే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది..డిమాండ్స్..యూనివర్సిటీలో సీట్ పొందిన ప్రతి ఒక విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి.హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన మెస్ సౌకర్యాలు కల్పించాలి.విద్యార్థులకు చదువుకోడానికి స్టడీ హాల్ సదుపాయలు కల్పించాలి.విద్యార్థులకు మేస్ లో ప్రతి ఒక విద్యార్థికి తినడానికి ప్లేట్ల సౌకర్యం కల్పించాలి .కావేరి హాస్టల్ నుండి మేస్ వెళ్ళే దారిలో విధుల్లో స్ట్రీట్ లైట్స్ అమరచాలి.హాస్టల్ పరిసర ప్రాంతాలలో పాముల భయంతో విద్యార్థులు ప్రాణహాని ఉంది కాబట్టి పరిసర ప్రాంతాలు శుభ్రం చేసి సంట్రైజేషన్ చేయాలి.మేస్ లో కనీస నీటి కుళాయిల సదుపాయాలు కల్పించాలి. హాస్టల్ లోని ప్రతి ఒక రూం కి డస్ట్బిన్ సదుపాయాలు కల్పించాలి.పై డిమాండ్ల సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కి సమస్యల పరిష్కారం కోసం. వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దృహన్ సైన్స్ కాలేజీ విద్యార్థి నాయకులు శివశంకర్,శ్రీకర్,విజయ్,పవన్, సునీల్,నితిన్,మరియు విద్యార్థులు పాల్గొన్నారు..



## వినాయక నగర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎంపీ నిధులు కేటాయించాలి బికార్పొరేట్ రాజ్యలక్ష్మి

**తెలంగాణ ,వీణ, ,మల్కాజ్గిరి..**

వినాయకనగర్ డివిజన్ లోని మౌలిక వసతుల కోసం ఎంపీ నిధులను మంజూరు చేయాలని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు.బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను కార్పొరేట్ రాజ్యలక్ష్మి కలిసి వినతి పత్రం అందజేశారు.ముఖ్యంగా సిసి కెమెరాలు, హిందూ స్మశానవాటికను వైకుంట ధామంగా అభివృద్ధి చేయడం వంటి అభివృద్ధి పనులకు ఎంపి స్థానిక అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని తెలిపారు.. వాజ్‌పేయి నగర్‌లో రైల్వే గేట్ వద్ద వంతెన నిర్మాణము కొరకు ఎంపీ ప్రయత్నము తో మొత్తము వ్యయము కేంద్ర ప్రభుత్వం పెట్టుటకు ముందుకు వచ్చినందువల్ల, త్వరలో పని మొదలుపెట్టాలని కోరడం జరిగిందన్నారు.. ప్రతి 10 నిమిషాలకు గేట్‌లు మూసివేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జిహెచ్‌ఎంసి, వాటర్‌వర్క్స్, విద్యుత్ శాఖల నుండి బడ్జెట్ ఆంక్షలలో జోక్యం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈటల నిధులను రోపింగ్ చేయడం ద్వారా పేర్కొన్న వారందరినీ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ ఉపాధ్యక్షుడు సాయి సురేష్ పాల్గొన్నారు



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# యాప్రాల్ శ్మసనవాటికలోని సమాదులను కూల్చివేస్తున్నారు

### అభివృద్ధి పేరుతో ఘోరీలను తొలగిస్తున్నవ్యక్తులపై చర్యలు తీసుకోవాలి ...

### యాప్రాల్ గౌడ సంఘం సభ్యుల డిమాండ్....

**తెలంగాణవీణ , మల్కాజిగిరి**

యాప్రాల్ సర్వే నెంబరు 249లోని శ్మసనవాటికలోని తమ పూర్వికుల సమాదులను కొల్లగొట్టి మనోభావాలను దెబ్బతీస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాప్రాల్ గౌడ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం యాప్రాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. యాప్రాల్ గీత కార్మికుల సంఘం అద్యక్షుడు వెంకటస్వామి, సభ్యులు బుడిద నర్సింహాగౌడ్ లు తమకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే శ్మసన వాటికను అభివృద్ధి చేస్తున్నామనీ చెప్పి శ్మసన వాటిన ప్రహారీ గోడను , తమ పూర్వీకుల ఘోరీలను తొలగించారనీ ఇదేమని అడిగితే దుర్భాషలాడుతూ, ఇష్టం వచ్చిన చోట చెప్పుకోమంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయమై పోలీసులకు తహసిల్దార్ కార్యాలయంతో పాటు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కేవలం కల్లు సోసైటీకి మాత్రమే అధ్యక్షులై సంఘం సభ్యులనే బెదిరిస్తూ అరాచారం చేస్తున్నాడంటూ గౌడ సంఘం సభ్యులు ఆరొపించారు. సమాదులను కూల్చివేసి అభివృద్ధి చేస్తున్నానంటూ ఒంటెద్దు పోకడలకు పాల్పడుతూ అదికారులను సైతం ఎక్కచేయకుండా వ్యవహరిస్తున్న వృక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడి ప్రభుత్వ శ్మసన వాటికలో గౌడ సంఘం తో పాటు



వివిధ కుల సంఘాలకు సంబంధించిన సమాదులున్నాయన్నారు. సోసైటీ డైరెక్టర్లను , కుల సంఘాల ప్రతినిధులను లెక్కచేయకుండా తమ పూర్వీకుల ఘోరీలను కూల్చి తమ మనోభావాలను దెబ్బతీస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు జగన్ గౌడ్, మండే నర్సింహాగౌడ్, వెంకటేష్ గౌడ్, రవిగౌడ్, నారాయణ, సాగర్, శ్రీకాంత్, భాస్కర్, శ్రవణ్, సంపత్, గిరి, సంతోష్, సువర్ణ, శోభారాణి, వికాస్, భరత్ , సూరీలు పాల్గొన్నారు.



# జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలను అంద జేయాలి : టీఎస్ జెయు



**తెలంగాణవీణ, హైదరాబాద్ :**

జర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు.. - ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి - తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు టీఎస్ ఆధ్వర్యంలో వినతి

జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జె యు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ లు కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. జర్నలిస్టుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తప్పనిసరిగా రూపొందించి అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్న లిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.



## తెలుగు విశ్వవిద్యాలయం నూతన విసి వెల్దండ నిత్యానందరావ్..వినతి పత్రం అందజేసిన ఓయూ జేఏసీ నాయకులు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలుగు విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా నియమితులైన ఆచార్య వెల్దండ నిత్యానందరావ్ కి టి ఎస్ జె ఏ సీ – ఓయూ జేఏసీ , సామాజిక తెలంగాణ విద్యార్థి సమైక్య రాష్ట్ర కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలుపుతూ విశ్వవిద్యాలయ సమస్యలపైన వినతి పత్రం అందజేశారు.

### విశ్వవిద్యాలయ సమస్యలు...

తెలంగానేతరులను ఎవరిని కూడా విశ్వవిద్యాలయంలో టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులలో ఎట్టి పరిస్థితుల్లో కూడా తీసుకోకూడదు.రిటైర్మెంట్ అయిన ప్రొఫెసర్లను కాకుండా విశ్వవిద్యాలయంలో పిహెచ్డి పూర్తి అయిన సీనియర్ విద్యార్థులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగ అవకాశం కల్పించాలి.ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలిపీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వెంటనే హాస్టల్ వసతి కల్పించాలి.విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సంబంధించి హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి, విద్యార్థులకు హెల్త్ బీమా కల్పించాలి.అమ్మాయిలకు ప్రత్యేకమైన జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి.పీజీ అడ్మిషన్ సీట్లను పెంచాలి, డబల్ పీజీ విద్యార్థులకు అడ్మిషన్ అవకాశం కల్పించాలి.పెంచిన పి.జీ ట్యూషన్ పిజ్ లను తగ్గించి 8000 తీసుకోవాలికార్యక్రమంలో విద్యార్థి నాయకులు దర్శనం జాన్, కంచర్ల బద్రి, రవి నాయక్, ముదిగొండ నవీన్, కొమ్ము అంబేద్కర్, పి. చిట్టిబాబు చావనపల్లి చంద్రయ్య,దరువు రమేష్ , తదితరు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు



## క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ను కలిసిన పలువురు పాస్టర్లు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాను బుధవారం తార్నాక డివిజన్కు చెందిన పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాస్టర్ జి. సుదర్శన్, బిషప్ మోజెస్, వీ జోసఫ్, బాబ్రాజు తదితరులున్నారు.



## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

**తెలంగాణ వీణ, ,మల్కాజిగిరి.**

జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం.మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్లో జరుగుతున్న సి.సి.రోడ్డు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని, ప్రజలకు అందుబాటులో త్వరగా తేవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, ప్రదీప్, ఇంతియాజ్, నాని,యాదగిరి, యాకూబ్ రెడ్డి, జ్ఞానేశ్వర్, వాసు, నాగయ్య సులోచన, పద్మ, మల్లిక తదితరులున్నారు



## ఘనంగా నారాయణ పాఠశాలల స్పోర్ట్స్ మీట్

**తెలంగాణ వీణ/తార్నాక:**

నారాయణ పాఠశాలల స్పోర్ట్ మీట్ అత్యంత ఘనంగా నిర్వహించారు.కబడ్డీ, కోకో క్రికెట్,వివిధ క్రీడలు బాల బాలికలకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి మాట్లాడుతూ... క్రిడల ద్వారా మానాసికోల్లాసం తో పాట, సోదర భావం పెంపొందుతాయి అని అన్నారు. అలాగే ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా అది గెలుపుకు నాందిగా మలచుకోవాలన్నారు. ఓలంపిక్స్ సెక్రటరి మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్శులే దేశ భవిష్యత్తు అని,మీరే సాంకేతిక సంపదగా మారాలని,నారాయణ యాజమాన్యం ఇలాంటి ఈవెంట్స్ నిర్వంచడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జి ఎమ్ గోపాల్ రెడ్డి,ఏ జి ఎమ్ బాల పరమేశ్వరరావు, నారామణ జోన్ (ఎన్ జి) ఫ్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్, ఉపాధ్యయ భృందం తదితరులు పాల్గోన్నారు.







## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం - కార్పొరేటర్ శ్రావణ్

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి .**

డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తా నని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నాలుగు లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. గత పదివేలుగా వేచి ఉన్న పనులు మోక్షం లభించడం పట్ల కాలనీవాసులు సంతోష వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సూపర్వైజర్ అజయ్ ,నాని రవి, మౌనిష్ తదితరులు పాల్గొన్నారు



## నేడు జిల్లా స్థాయి క్రీడలు పోటీలు..

**తెలంగాణ ,వీణ ,మల్కాజిగిరి.**

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్నిపురస్కరించుకొని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా వికలాంగులసంక్షేమధికారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడాల పోటీలను రామకృష్ణాపురం, నేరెడ్మేట్ నందు గల అంబేద్కర్ ఫుట్బాల్ గ్రౌండ్ లో గురువారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆటల పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలను స్థానిక హెలెన్ కెల్లర్స్ బదిరుల కళాశాల ఫౌండర్ చైర్మన్ లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ పర్యవేక్షణలో నిర్వహించబడును . ఈ పోటీలలో పాల్గొనదాల్చిన క్రీడాకారులు జిల్లా లోని వివిధ ప్రత్యేక పాఠశాలలో చదివే విద్యార్థులు తమ పేర్లను ఉదయం 8 గంటల నుండి 9 గంటల లోపు సెల్ ఫోన్ ద్వారా నమోదు చేసుకోగలరు సెల్ నెంబర్ 8978713923,మిగుతా వివరాల కోసం చందన ప్రియ ను పై ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ ఆటల పోటీలలో 10 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు జూనియర్ గ్రూప్, 19 నుండి 55 సంవత్సరాల వరకు సీనియర్ గ్రూప్ గా విభజించారు. ఇందులో ట్రైసైక్లియింగ్, రన్నింగ్, షాట్ పుట్, జవాలిన్ త్రో, చెస్, క్యారం మొదలగు వాటిలో పోటీలను నిర్వహిస్తారు., దీనిలో గెలిచిన వారికి డిసెంబర్ 3వ తేది న జరుగు ప్రపంచ వికలాంగుల దినోత్సవం నందు రవీంద్ర భారతి యందు, మెడల్, సర్టిఫికెట్ లను బహుకరించదరు. కనుక ఆసక్తి గల వారు పాల్గొనవల్లనే స్పోర్ట్స్ చైర్మన్ ప పాఠన్ ఉమర్ ఖాన్ తెలిపారు



## రామ్ రాజ్ కాటన్ షోరూం ప్రారంభం .

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**తెలంగాణ వీణ మల్కాజిగిరి.**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో రామ్ రాజ్ కాటన్ షో రూమ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ కస్టమర్లకు అందుబాటులో ఉంటూ సరసమైన ధరలకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, చెన్నారెడ్డి, సత్యనారాయణ, సానాది శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





## మాజీ ఐపీఎస్ అధికారిపై పరువు నష్టం దాఖలు చేశా : ఎన్సీపీ నేత సుప్రియా

**ముంబై,నవంబర్ 20 (తెలంగాణవీణ):**

ఎన్సీపీ నేత సుప్రియా సూలే 2018లో బిట్కాయిన్ స్కామ్కు పాల్పడినట్లు మాజీ ఐపీఎస్ ఆఫీసర్ రవీంద్ర పాటిల్ ఆరోపించారు. కాంగ్రెస్ నేత నానా పటోల్ కూడా ఆ కుంభకోణంలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆ అంశంపై బుధవారం సుప్రియా సూలే రియాక్ట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె ఆ అంశంపై మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలను సుప్రియా ఖండించారు. మాజీ ఐపీఎస్ ఆఫీసర్పై పరువునష్టం కేసు దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుప్రియా తెలిపారు. 2018లో బిట్కాయిన్ స్కామ్ డబ్బులతో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు సూలేపై ఆరోపణలు ఉన్నాయి. అయితే ఓటర్లను దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.





తెలంగాణ వీణ

జనరల్

21 గురువారం నవంబర్ 2024

# వ్యవసాయాభివృద్ధికి చేయూత

## మంత్రి పొంగులేటి వెల్లడి

**ఖమ్మం,నవంబర్20(తెలంగాణవీణ):**

వ్యవసాయం బాగుంటేనే అన్ని బాగుంటాయని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇంకా బాగుంటుందని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మొదలు ఉచిత కరెంట్ ధాన్యం సేకరణ వంటి విషయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణ, సంచులు, సకాలంలో చెల్లింపులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అప్పటి వరకూ కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు.తెలంగాణలో పంటలు అద్భుతంగా పండుతున్నాయని అన్నారు. ఎక్కడిక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, అవసరమైతే సంచులను తెప్పిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాజీలేదని గుర్తుచేశారు. అన్నదాతల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రైతులందరూ అండగా ఉండాలని కోరారు. ఇకపోతే మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం రొయ్య పిల్లలు, చేప పిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలతో మత్స్యకారులు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ రొయ్య పిల్లలు, చేప పిల్లలను పెంచుకొని వాటి వేట ఆధారంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఇదిలావుంటే ఉమ్మడి జిల్లాలో ఈసారి విస్తారంగా పత్తి సాగైంది. ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తున్నది. నాలుగేళ్ల నుంచి రైతులు పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ వస్తున్నారు. గిట్టుబాటు ధరలు ఏటా పెరుగుతుండడంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవడం, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో సాగుకు ఢోకా లేకుండాపోయింది. పత్తి సాగుకు తక్కువ పెట్టుబడులు అవుతుండడంతో రైతులూ ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేపడుతున్నారు. పత్తి తీత పనులు ప్రారంభం కావడంతో కూలీలకే కాదు ఆటోలు, ట్రాలీ యజమానులకూ గిరాకీ పెరిగింది. కూలీలు తీసిన పత్తిని రైతులు మార్కెట్లకు తరలిస్తున్నారు. ఆరు నెలల పాటు ఆటో, ట్రాలీ యజమానులకు డిమాండ్ ఉంటుంది. సబ్‌యార్డులు ఉన్న దూరాన్ని బట్టి ట్రాలీ యజమానులు చార్జీలు




వసూలు చేస్తున్నారు. కూలీలకు ఉపాధి లభిస్తున్నది. గతేడాది కంటే ఈ సారి ధరలు తక్కువగా ఉన్నాయి. సుజాతనగర్, జూలూరుపాడు మార్కెట్లకు భారీగా పత్తి బస్తాలు తరలివస్తున్నాయి. క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మిల్లుల్లో యాజమాన్యాలు పత్తి ఆరబెట్టుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి వసతి కల్పించారు. మద్దతు ధరకు మించి ట్రేడర్స్ ధరలు పెంచుతుండ డంతో రైతులు సబ్‌మార్కెట్లలో పంటను విక్రయిస్తున్నారు. నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు బయట మార్కెట్‌కే మొగ్గు చూపుతున్నారు.రైతులు కూలీలకు కిలోల చొప్పున లెక్కగట్టి కూలి చెల్లిస్తున్నారు. ఒక్కో కూలీ రోజుకు రూ.500 నుంచి రూ.700 వరకు సంపాదిస్తున్నారు. సబ్‌యార్డుల్లో పత్తి లోడింగ్ చేసే కూలీలు రోజుకు రూ.వెయ్యి వరకు కూలి పొందుతున్నారు. ఒక్కో సబ్‌యార్డులో వందలాది మంది పనిచేస్తున్నారు.

# ఆక్వా ఎగమతులపై అంతర్జాతీయ ప్రభావం

## ధరలు తగ్గడంతో నష్టాల్లో రైతులు

**ఏలూరు,నవంబర్20(తెలంగాణవీణ):**

ప్రభుత్వానికి ఏటా కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న రంగం ఆక్వాదే. అయితే దీనికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినా మొదటి నుంచి రైతులే కష్టనష్టాలను ఎదుర్కొని సాగు చేస్తున్నారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రభుత్వం నామమాత్రం గానే చర్యలు తీసుకుంటుంది. మూడేళ్లుగా రొయ్యల మేత ధరలు పెరుగుతున్న తీరుపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్ష్యానికి మించి ఉత్పత్తులు సాధిస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తూ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నా నాయకులకు మాత్రం పట్టడం లేదు. వ్యాధుల తీవ్రత, నీటి కొరత, మౌలిక వసతుల లేమి, నూతన పరిజ్ఞానం అందుబాటులో లేక నష్టాలపాలవుతున్నారు. ప్రస్తుతం ఆక్వా రైతులు తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. విదేశాలకు ఎగుమతులు నిలిచిపోవడంతో వ్యాపారులు కొనుగోళ్లు బాగా తగ్గించడం వల్ల మార్కెట్లో రొయ్య ధర దారుణంగా పతనమైంది. విదేశాల నుంచి ఆర్డర్లు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు, కోల్డ్ స్టోరేజీలు రొయ్యల నిల్వలతో నిండిపోయాయి. రొయ్యల సాగు ఖర్చు బాగా పెరిగిపోయింది. రూ.లక్షల నష్టాలతో రొయ్య రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. జనవరి వరకు ఆగి ఫిబ్రవరి నుంచి పండుగప్ప సాగు చేయాలనే ఆలోచనలో కొంతమంది రైతులున్నారు. ఉమ్మడి జిల్లాలో రొయ్యల సాగు విస్తీర్ణం 1.2 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. వార్షిక ఉత్పత్తి నాలుగు లక్షల టన్నులు. వార్షిక ఆదాయం రూ.18 వేల కోట్లు. 24 శీతల గిడ్డంగులు ఉన్నాయి. విదేశాలకు ఆర్డర్లు తగ్గడంతో ఆక్వా మార్కెట్ కుదేలైంది. పలు దేశాల్లో రొయ్య దిగుబడులు బాగా వచ్చాయి. దీంతో మన ప్రాంతం నుంచి ఎగుమతులు తగ్గిపోయాయి. మొన్నటి వరకు అధిక వర్షాలు, ప్రస్తుతం చలి వాతావరణం కారణంగా వైరస్‌లు విజృంభించి రొయ్యల దిగుబడులు 50 శాతానికి పడిపోయాయి. ఆర్థికమాంద్యం నేపథ్యంలో యూరోపియన్ దేశాలకు ఎగుమతులు భారీగా క్షీణించాయి. ఎగుమతులు తగ్గడంతో ఆ ప్రభావం రొయ్యల మార్కెట్లపై పడింది.

# టిడిపి వైపు వైసిపి అసమ్మతి నేతల దృష్టి

**గుంటూరు,నవంబర్20(తెలంగాణవీణ):**

వైసిపిలో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతిని తమకు అనుకూలంగా మలచుకోవాలని అధికార టిడిపి యోచిస్తోంది. ఇంతకాలం జగన్ నాయకత్వానికి ఎదురులేదని అంతా భావించారు. అయితే ఇదంతా పదవులు ఉన్నంత వరకే అన్నది స్పష్టం అయ్యింది. ఆయా జిల్లాల్లో అసమ్మతి సెగలు మెల్లగా బయటకు వస్తున్నాయి. టిడిపి జోరు పెంచడంతో కొందరు అందులో చేరుతున్నారు. రేపు పదవి రాదు..జగన్ మళ్లీ అధికారంలోకి రాడనుకున్న వారు ఇప్పటి నుంచి తమవంతు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.. అలాంటిదేమీ లేదని నాయకులు ప్రకటించుకున్నా.. రాజకీయాల్లో ఇదంతా సమజంగానే చూడాలి. ఆయా జిల్లాల్లో ఉన్న నేతల గురించి టిడిపి ఆరా తీస్తోందని సమాచారం. మరోవైపు అసంతృప్తితో ఉన్న వారి దారెటన్నది ఇప్పుడు చర్చిస్తున్నారు.

# సీఎం రేవంత్ నిర్లక్ష్యానికి 42 విద్యార్థి ప్రాణాలు

## గురుకులాల్లో కానరాని వసతులు : హరీశ్‌రావు

**హైదరాబాద్,నవంబర్ 20 (తెలంగాణవీణ):**

నల్లగొండ జిల్లా కేతెపల్లి మండల పరిధిలోని బీసీ గురుకులంలో ఓ విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పాము కాటుకు గురై మరో గురుకుల విద్యార్థి ఆసుపత్రి పాలైన వార్త తీవ్రంగా కలిచివేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన పిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో చేరుతుండడం సిగ్గుచేటన్నారు. గురుకులాల్లో కుక్కకాట్లు, ఎలుక కాట్లు, పాము కాట్లు సాధారణంగా మారడం దురదృష్టకరమన్నారు. విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలు తన వద్దనే ఉన్నా ముఖ్యమంత్రి ఏనాడు సమీక్ష చేయడని హరీశ్‌రావు మండిపడ్డారు. పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా పట్టించుకోడు... ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలైన పట్టించుకోడు. టీచర్లు కావాలంటూ విద్యార్థులు రోడ్డెక్కినా పట్టించుకోడు... పాముకాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులతో ఆసుపత్రుల పాలైనా పట్టించుకోడని విమర్శించారు. మీ 11నెలల కాలంలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి అని ఎన్నిసార్లు మొత్తుకున్నా పట్టించుకోవాలని హరీశ్‌రావు కోరారు. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలన్నారు. విద్యాశాఖ ప్రక్షాళన అంటూ ప్రగల్భాలు పలకడం కాదు రేవంత్ రెడ్డి.. గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించి, విద్యాబోధన జరిగేలా చూడండి. అభం శు భం తెలియని చిన్నారుల ప్రాణాలు కాపాడండి అని హరీశ్‌రావు కోరారు.



# కార్తీకంలో నిత్య దీపోత్సవాలు (ఆధ్యాత్మికం )

**తిరుపతి,నవంబర్20(తెలంగాణవీణ):**

వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్టమైనది. ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని స్వామిజీలు ఉద్ఘాటించారు. ఏటా తిరుపతిలో అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహిస్తారు. ఈ యేడు కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఇక తిరుమలతో పాటు, పద్మావతి అమ్మవారి దేవాలయ ప్రాంగణాల్లో నిత్యం దీపోతసవం కన్నుల పండువుగా సాగుతోంది. దపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుం దంటారు. పవిత్రమైన కార్తీక మాసంలో దీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞానమనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థిస్తున్నారు. దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందంటారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని కోరుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజున భక్తులతో దీప మంత్రం మూడుసార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో తిరుపతి ప్రాంగణం వెలుగుతో నిండిపోయింది.

# తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

**నవంబర్ 20 (తెలంగాణవీణ):**

ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని చెన్నై సహా తూత్తుకుడి, తిరునల్వేలి, తిరువావూరు, నాగపట్నం, కరైకల్ సహా పలు జిల్లాల్లో రాత్రి నుంచి ఎడతెరిపిలేని భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా.. రామనాథపురం, తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్కాసి, తిరువారూరు జిల్లాల్లో ఈరోజు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మరోవైపు కన్యాకుమారి జిల్లాలోని కన్యాకుమారి, పేచిపరై ప్రాంతాల్లోనూ విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. కరైకల్‌లో పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. తూత్తుకుడిలో మాత్రం కేవలం స్కూల్స్‌కు మాత్రమే సెలవు ఇచ్చారు. కళాశాలలు యథావిధిగా కొనసాగనున్నాయి. రానున్న ఐదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు అలర్ట్ ప్రకటించింది.








# సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ

## - మాజీమంత్రి టి హరీష్ రావు.

**తెలంగాణవీణ న్యూస్ ప్రతినిధి**

**చిన్నచింతకుంట మహబూబ్ నగర్ జిల్లా.**



సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువని మాజీ మంత్రి బిఆర్ఎస్ నాయకుడు టి హరీష్ రావు అన్నారు. బుధవారం మధ్యాహ్నం శ్రీ శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకొని అనంతరం ఎం.అజయ్ కుమార్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఏమి చెప్పాడో మీ అందరికీ తెలుసు తనకు భక్తి ఉందని పేదల దేవుడు మన ఊరి దేవుడు కురుమూర్తిస్వామి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణం చేస్తున్న పంద్రాగస్టు కల్లా రైతుల రుణమాఫీ చేసి తీరుతాని కురుమూర్తి దేవుడు మీద ఒట్టు పెట్టి మాట తప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి ఆరోజు అటున్న సూర్యుడు ఇటు పొడిచిన భూమి ఆకాశం ఒకటైన మాట తప్పను అని మాట్లాడి కురుమూర్తి వెంకటేశ్వర స్వామి పై ప్రమాణం చేసి చెప్తున్నా మాట తప్పను పంద్రాగస్టులోగా రైతుల రుణమాఫీ చేస్తానని పార్లమెంట్ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రజలకు మాటిచ్చారు. మరి నిజంగా మాట మీద నిలబడ్డార అడగండి. నేలివిడి గ్రామంలో ఆగాను అక్కడ రైతు లక్ష్మయ్య, కృష్ణ యాదవ్, సీతమ్మ, శాంతమ్మ కొంతమంది రైతులని అడిగా రుణమాఫీ అయిందా అని మాకు రుణమాఫీ కాలేదు అని నాకు చెప్పిన్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఈమధ్య కురుమూర్తిస్వామివారిని దర్శించుకొని నీ పైనే ఒట్టేసి ప్రజలకు ఇచ్చిన మాటను తప్పాను నన్ను క్షమించు దేవుడా అని వేడుకుంటాడు అని అనుకున్నాను కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను,అటు దేవుని మోసాగించడాని టి.హరీష్ రావు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడా ప్రజలకు మాయమాటలు చెప్పి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కరని అన్నారు. రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానాని అన్నాడు మరి తీసుకున్నాడా ఎన్నికల ముందు బాండ్ పేపర్ మీద రాసిచ్చాడు 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తానని మాట ఇచ్చాడు మరిమాట మీద నిలబడ్డాడ అని ప్రశ్నించారు. కురుమూర్తి దేవుడు మీద కనబడ్డ దేవాలయాల మీద చర్చి మీద, దర్గాల మీద మసీదుల మీద ఒట్టు పెట్టి ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తానని అన్నాడు రైతులకు పూర్తిగా రుణమాఫీ అయ్యిందా అని ప్రశ్నించారురేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ జనరల్ గా ఎవడు ఎక్కువ మాట్లాడుతాడు చేతగానోడు పరిపాలన చేతగానోడు ఓడిపోయేవాడు ఫ్రెస్టేషన్లో ఈ వందల కొద్ది మాటలు అన్ని మాట్లాడుతుంటాడు. రేవంత్ రెడ్డికి కెసిఆర్ భయం పట్టుకున్నదని అన్నారు.కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ను నోటికివచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డిసీఎం స్థాయిలో ఉండి ఇష్టం వచ్చినట్లు కెసిఆర్ ను మాట్లాడటం తగదని అన్నారు.పాలకుడే పాపం చేస్తే ఆ రాజ్యానికి అరిష్టం పాలకుడు దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పితే ఆ ప్రాంతానికి నష్టం జరుగుతుంది కానీ ఆ దేవుడుకి కోపం అరిష్టం రాకూడదని ఈ ప్రాంత ప్రజలను ప్రాంతాన్ని చల్లగా చూడాలని కురుమూర్తి స్వామిని వేడుకున్నామని అన్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర లో ఎన్నికల ప్రచారంలో మేము ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బి.ఆర్.ఎస్ 100 సీట్లు గెలవడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాసులు,రజిని సాయిచంద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట రాములు మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి కొత్తకోట కరుణాకర్ రెడ్డి, ఎం.అజయ్ కుమార్ రెడ్డి, మోహన్ గౌడ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా స్కూళ్ల మూసివేత

## డిసెంబర్ 14వ తేదీ రెండో శనివారం సెలవు తీసివేత

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20 (తెలంగాణవీణ):**

సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. ప్రయివేటు బడులకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలు అధికారికంగా పిల్లల తల్లిదండ్రులకు మేసేజ్‌లు పంపారు. ఈ నెల 20న సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. మా పాఠశాల వాహనాలను సభకు పంపిస్తున్నాం. ఈ కారణంగా విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తున్నాం. డిసెంబర్ 14న రెండో శనివారం రోజున సెలవు ఉండదని, ఆ రోజు పాఠశాలలు పని చేస్తాయని యాజమాన్యాలు పేర్కొన్నాయి. రాజన్న సిరిసిల్ల డీఈవో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వస్తే స్కూళ్ళు మూయడమేంటి..? అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ చేసే నిర్వాకానికి విద్యార్థులు బలవ్వాలా..? అంటూ కాంగ్రెస్ నియతృత్వ పాలన, వికృత చర్యలపై మండిపడుతున్నారు. అర్థం పర్థం లేని కాంగ్రెస్ చేష్టలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నిన్న హనుమకొండలో కాంగ్రెస్ సభ జరిగిన విషయం తెలిసిందే. ఈ సభ నేపథ్యంలో హనుమకొండలోని ప్రయివేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గతంలో వరంగల్‌కు మోదీ, కేసీఆర్ వెళ్లినప్పుడు కూడా ఏ ఒక్క పాఠశాలకు కూడా సెలవు ప్రకటించలేదు. కానీ రేవంత్ మాత్రం తన సభలకు ప్రయివేటు స్కూళ్ల బస్సులను వాడుకోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. కుల గణన కోసం ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న రేవంత్ ప్రభుత్వంపై పలువురు నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే.

# ఉత్తర భారతంలో క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

## ప్రజలకు కళ్లమంటలు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు

**న్యూఢిల్లీ,నవంబర్ 20 (తెలంగాణవీణ):**

దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 450కుపైనే నమోదవుతోంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళ్ల మంటలు, తలనొప్పి వంటి పలు అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో పలు నగరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటున్నాయి. దేశంలోని దాదాపు తొమ్మిది నగరాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా మంచి కేటగిరీలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అతి తక్కువ కాలుష్య నగరాల జాబితాలో మిజోరాంలోని ఐజ్వాల్ తొలి స్థానంలో ఉంది. ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 26 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. దీంతో అక్కడి నివాసితులు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఐజ్వాల్ తర్వాత సిక్కింలోని గ్యాంగ్‌టక్, మేఘాలయాలోని షిల్లాంగ్ వరుసగా రెండు, మూడు స్థానాలో నిలిచాయి. ఈ నగరాల్లో ఏక్యూఐ లెవల్స్ వరుసగా 35, 36 వద్ద నమోదయ్యాయి. ఆ తర్వాత అస్సాంలోని గువాహటిలో 40, కర్ణాటకలోని చామరాజనగర్ 41, బాగల్‌కోట్‌లో 42, కేరళ త్రిస్సూర్‌లో 43, అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్లగన్‌లో 51, అస్సాం నాగాన్ నగరంలో ఏక్యూఐ లెవల్స్ 53తో సంతృప్తికరంగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ అత్యంత కాలుష్య నగరాల్లో తొలి స్థానంలో ఉంది. ఇక్కడ గాలి నాణ్యత సూచీ తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 422 వద్ద నమోదైంది. మంగళవారంతో పోలిస్తే.. నేడు ఏక్యూఐ లెవల్స్ 494 నుంచి 422కి పడిపోయింది. అయినప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది.



# కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

## జనవరి 22కి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 20 (తెలంగాణవీణ):**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది. ఆర్థిక మంత్రిగా చిదంబరం ఈ ఒప్పందాన్ని



ఆమోదించేందుకు తనశక్తికి మించి ప్రయత్నించారని.. దాంతో కొందరికి లబ్ధి చేకూరిందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేయగా.. మనీలాండరింగ్ నేపథ్యంలో ఈడీ సైతం రంగంలోకి దిగింది.










# బీచ్ లో ఎంజాయ్ చేస్తున్న టీమిండియా ప్లేయర్స్

ఆస్ట్రేలియా టూర్ కు వెళ్లిన టీం ఇండియా ప్లేయర్లు ఎంజాయ్ చేస్తున్నారు. నిన్నటి వరకు విపరీతంగా నెట్స్ లో ప్రాక్టీస్ చేసిన టీమిండియా ప్లేయర్లు.. ఆస్ట్రేలియా లో ఉన్న బీచ్ లో ఎంజాయ్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన ఓ వీడియోను కూడా టీమిండియా ప్లేయర్ కేఎల్ రాహుల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. కేఎల్ రాహుల్ తో పాటు జూరెల్, నితీష్ కుమార్ రెడ్డి లాంటి యంగ్ ప్లేయర్లు కూడా బీచ్ కి వెళ్లారు. ఈ సందర్భంగా బీచ్ లో స్విమింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు టీమిండియా ప్లేయర్లు. అయితే రోజంతా ప్రాక్టీస్ చేసి%ౌ% అలసిపోయిన తర్వాత బీచ్ లో ఎంజాయ్ చేస్తున్నట్లు కేఎల్ రాహుల్ తన పోస్టుపై%ౌ% రాసుకొచ్చాడు. ఇది ఇలా ఉండగా బోర్డర్ గవాస్కర్ టోర్నమెంట్ లో భాగంగా%ౌ% ఆస్ట్రేలియా కి వెళ్ళింది టీం ఇండియా. ఈ టోర్నమెంట్లో ఏకంగా 5 టెస్ట్ మ్యాచ్లు ఆడాల్సి ఉంది. ఇందులో నాలుగు టెస్టు మ్యాచ్లు గెలిస్తేనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ కు అర్హత సాధిస్తుంది టీమిండియా. అందుకే టీమిండియా ప్లేయర్లు భారీగా కసరత్తు చేస్తున్నారు. ఆస్ట్రేలియా లాంటి గడ్డపైన టీమిండియా నాలుగు మ్యాచ్లు గెలవడం చాలా కష్టమే. ఇది ఇలా ఉండగా నవంబర్ 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ పెర్త్ వేదికగా జరగనుంది.అయితే మొదటి టెస్ట్ మ్యాచ్ కు గిల్ తో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండే అవకాశాలు కనిపించడం లేదు. కొడుకు పుట్టిన నేపథ్యంలో రోహిత్ శర్మ మొదటి మ్యాచ్ కు దూరం కాబోతున్నారట. ఈ మేరకు ఇప్పటికే భారత క్రికెట్ నియంత్రణ మండలికి సమాచారం కూడా ఇచ్చారట. భారత క్రికెట్ నియంత్రణ మండలి అధికారుల పర్మిషన్ నిమిత్తమే ఆయన ఇండియాలో ఉన్నారు. అయితే రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. ఆ సమయానికి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా కు వెళ్లి రెండవ టెస్ట్ ఆడతాడు. అయితే మొదటి టెస్ట్ నేపథ్యంలో రోహిత్ శర్మ అందుబాటులో లేకపోతే%ౌ% బుమ్రా కు కెప్టెన్సీ బాధ్యతలు ఇవ్వనున్నారు. ఈ అటు గిల్ ప్రాక్టీస్ సెషన్ లో గాయపడ్డాడు. అందుకే మొదటి టెస్ట్ కు దూరం కాబోతున్నానని సమాచారం. గిల్ ఒకవేళ దూరం అయితే అతని స్థానంలో%ౌ% కేఎల్ రాహుల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అంతేకాదు గిల్ స్థానంలో తుది జట్టులోకి%ౌ% జూరెల్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అటు తెలుగు ప్లేయర్ నితీష్ కుమార్ రెడ్డికి కూడా మొదటి టెస్ట్ లో అవకాశం రానుందట. ఈ మ్యాచ్.. ద్వారా తన అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ లోకి అడుగుపెట్టబోతున్నాడు నితీష్ కుమార్ రెడ్డి. కాగా బోర్డర్ గవాస్కర్ టోర్నమెంట్ కు సంబంధించిన జెర్సీలతో%ౌ% టీమ్ ఇండియా ప్లేయర్లు దిగిన ఫోటోలు తాజాగా భారత క్రికెట్ నియంత్రణ మండలి విడుదల చేసింది.



# భువిని కొనుగోలు చేయాలని అనుకుంటోన్న లక్నో

టీమిండియా ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఇప్పుడు భువనేశ్వర్ కుమార్%ౌ%. టీమిండియాలో ఛాన్సులు రాక.. కనుమరుగు అయ్యారు. భువనేశ్వర్ కుమార్ ఒకానొక సమయంలో టీమిండియాలో ప్రధానమైన బౌలర్. పేస్ బౌలింగ్ విధానంలో భారత జట్టును ముందుండి నడిపించాడు. తన స్వింగ్ తో ప్రధాన జట్ల బ్యాట్స్మెన్లను ముప్పుతిప్పలు పెట్టించి చెమటలు పట్టించేవాడు. ఇన్ స్వింగ్, అవుట్ స్వింగ్ ఇలా అన్ని రకాల వైవిధ్యమైన బంతులను వేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపించేవాడు. అయితే ఫామ్ కోల్పోయి జట్టుకు దూరమయ్యాడు. ఆ మధ్య రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లుగా హింట్ ఇచ్చాడు. తన ఇన్ స్టాగ్రామ్ బయోలో క్రికెటర్ అన్న పదాన్ని తొలగించాడు. ఇంతకుముందు అతని ఇన్ స్టా బయోలో ఇండియన్ క్రికెటర్ అని ఉండేది. భువనేశ్వర్ కుమార్ చివరిగా 2022 నవంబర్ 22న తన అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం భువనేశ్వర్ కుమార్ సయ్యద్ ముస్తాక్ ఆలీ ట్రోఫీ కోసం సిద్ధమవుతున్నాడు. ఈ ట్రోఫీలో కెప్టెన్ పాత్రలో కనిపించనున్నాడు. తాజాగా ఉత్తరప్రదేశ్ జట్టును అనౌన్స్ చేశారు. ఇందులో భువనేశ్వర్ కుమార్ ను ఉత్తరప్రదేశ్ కెప్టెన్ గా ప్రకటించారు. గతంలో భువీ కి కెప్టెన్సీ చేసిన అనుభవం ఉంది. ఐపీఎల్ 16వ సీజన్ తొలి మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ అందుబాటులో లేకపోవడంతో భువనేశ్వర్ కుమార్ కు జట్టు పగ్గాలు అప్పగించారు. మొత్తంగా ఎనిమిది మ్యాచ్లలో కెప్టెన్ గా ఉన్నాడు. భువనేశ్వర్ కుమార్ కెప్టెన్సీలో హైదరాబాద్ రెండుసార్లు విజయం సాధించింది. మరి ఇప్పుడు భువనేశ్వర్ సారథ్యంలో ఉత్తరప్రదేశ్ తన జట్టును ఏ విధంగా నడిపిస్తాడో చూడాలి. భువీ తన కెరీర్ లో 21 టెస్టులు ఆడాడు. 37 ఇన్నింగ్స్ లో 63 వికెట్లు తీశాడు. 121 వన్డేలు, 141 వికెట్లు తీశాడు. ఇది కాకుండా 87 టీ20 ఇంటర్నేషనల్స్ లో 90 వికెట్లు తన ఖాతా లో వేసుకున్నాడు. ఇకపోతే ఉత్తరప్రదేశ్ జట్టులో రింకూ సింగ్, నితీష్ రానా, యష్ దయాల్, పీయూష్ చావ్లా, శివమ్ దూబే వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారు. ఐపీఎల్ వేలానికి ముందు రింకు, యాష్ దయాల్ వంటి ఇతర ఆటగాళ్లను వారి జట్టులో ఉంచుకున్నాయి. కాగా సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ నవంబర్ 23న ప్రారంభమవుతుంది. అయితే.. లక్నో జట్టు.. వేలంలో భువిని కొనుగోలు చేయాలని అనుకుంటోంది. భువిని కొనుగోలు చేసి.. కెప్టెన్సీ ఇవ్వాలని అనుకుంటోందట.



# సచిన్ టెండూల్కర్ ను కూడా గజగజ వనికించాడు



టీమిండియాలో ఎంతోమంది స్టార్ క్రికెటర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే అందులో కొంతమంది మాత్రమే స్టార్ క్రికెటర్లు గా ఎదుగుతున్నారు. మరికొంతమంది క్రికెటర్లు మాత్రం అడపా దడప్ప మ్యాచులు ఆడి ఆ తర్వాత చాన్సులు లేక అల్లాడుతున్నారు. కానీ తమ చిన్ననాటి తనంలోనే టీమిండియా క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చి%ౌ%. దాదాపు 20 సంవత్సరాల పాటు టీమ్ ఇండియాను ఏలిన క్రికెటర్లు కూడా ఉన్నారు. అలాంటి క్రికెటర్లలో సచిన్ టెండుల్కర్ ఒకరు. లిటిల్ మాస్టర్ సచిన్ టెండూల్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. క్రికెట్ గాడ్ గా లిటిల్ మాస్టర్ సచిన్ టెండూల్కర్ కు పేరు ఉంది. ఆయన గ్రౌండ్ లోకి దిగాడు అంటే బౌలర్లు బెంబేలెత్తిపోవాలి. ఇప్పటికే%ౌ% ఎన్నో వేల పరుగులు చేసిన సచిన్ టెండుల్కర్%ౌ% సెంచరీలు అలాగే హాఫ్ సెంచరీలు చేసి రికార్డు సృష్టించాడు. అప్పటి పిచ్ లు, అప్పటి బౌలర్ల ధాటికి కూడా టన్నుల కొద్ది పరుగులు చేసిన ఏకైక వీరుడు సచిన్ టెండూల్కర్. ఎన్నో ఒడి దోడుకులు ఎదుర్కొని మరీ టీమిండియా కు అనేక విజయాలు అందించాడు సచిన్ టెండూల్కర్. అయితే అలాంటి సచిన్ టెండూల్కర్ ను కూడా పాకిస్తాన్ స్టార్ బౌలర్ గజగజ వనికించాడు. అతని బౌలింగ్కు సచిన్ టెండూల్కర్ బొక్కలు కూడా విరిగాయి. ఆ ప్లేయర్ ఎవరో కాదు షోయబ్ అక్తర్ . ఇతని బౌలింగ్లో బొక్కలు విరిగిన సరే టీమిండియా తరపున ఆడి విజయాన్ని అందించాడు సచిన్ టెండూల్కర్. అయితే ఈ విషయాన్ని తాజాగా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ బయటపెట్టారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సౌరవ్ గంగూలీ%ౌ% ఈ విషయంపై మాట్లాడారు. ఒకానొక సమయంలో పాకిస్తాన్ తో టీమ్ ఇండియా తలపడింది. ఆ సమయంలో నేను అలాగే సచిన్ టెండుల్కర్ బ్యాటింగ్ చేస్తున్నాం అంటూ సౌరవ్ గంగూలీ పేర్కొన్నారు. అప్పుడు పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ సోయబ్ అక్తర్ బౌలింగ్ చేశాడు.అయితే అతను వేసిన ఓ బంతి సచిన్ టెండూల్కర్ పక్కటెముకలకు తాకడం జరిగింది. దీంతో సచిన్ టెండూల్కర్ కుప్పకూలాడు. ఆ తర్వాత మళ్లీ బ్యాటింగ్ చేస్తానని సచిన్ తల ఊపాడు. ఆ తర్వాత చివరి వరకు ఆడి టీం ఇండియాను గెలిపించాడు అని సచిన్ టెండూల్కర్ పై ప్రశంసలు కురిపించారు టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ. అయితే%ౌ% మరుసటి రోజు సచిన్ టెండూల్కర్.. నడవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డాడు అంటూ గంగూలీ తెలపడం జరిగింది. దాంతో ఆసుపత్రికి వెళ్తే%ౌ% సచిన్ పక్కటెముకల్లో క్రాక్ వచ్చిందని వైద్యులు చెప్పినట్లు గంగూలీ వివరించాడు. దీంతో సచిన్ టెండూల్కర్ కు ప్రథమ చికిత్స అందించారని చెప్పుకొచ్చారు టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ. ఇక అప్పటి నుంచి సచిన్ టెండూల్కర్ అంటే తనకు గౌరవం పెరిగిందని%ౌ% అలాంటి ఆటగాడు మళ్లీ టీమిండియా కు దొరకడానికి కొనియాడారు.

# కేఎల్ రాహుల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు

మ్యాచ్లో భారత ఏ జట్టు బౌలర్ల చేతిలో కేఎల్ రాహుల్, గిల్, విరాట్ కోహ్లి గాయపడ్డారు. గిల్ చేతి వేలుకు ఫ్రాక్చర్ కావడంతో ఇబ్బందిపడ్డాడు. దీంతో అతడు తొలి టెస్ట్ కు దూరమయ్యాడు. అతడి స్థానంలో కేఎల్ రాహుల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు.. కేఎల్ రాహుల్ ప్రాక్టీస్ మ్యాచ్లో గాయపడ్డప్పటికీ.. తర్వాత తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. ఇటీవల కాలంలో కేఎల్ రాహుల్ పెద్దగా రాణించలేకపోతున్నాడు. వన్డే వరల్డ్ కప్ తర్వాత.. మళ్లీ అతడు ఆ స్థాయిలో సత్తా చాట లేకపోతున్నాడు. దీంతో కేఎల్ రాహుల్ కు ఆస్ట్రేలియా సిరీస్ లిట్మస్ టెస్ట్ లాగా మారింది. ఇందులో గనుక అతడు రాణిస్తే.. టీమ్ ఇండియాకు ఇక తిరుగుండదు. మూడో స్థానంలో దేవ్ దత్ పడిక్కల్, నాలుగో స్థానంలో విరాట్ కోహ్లీ, ఐదవ స్థానంలో రిషబ్ పంత్ ఆర్డరని తెలుస్తోంది. ఆరవ స్థానంలో సర్ఫరాజ్, జురెల్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉందని సమాచారం. ఆల్ రౌండర్ కోటాలో నితీష్ కుమార్ రెడ్డి, అశ్విన్ కు చోటు దక్కుతుందని సమాచారం. పేస్ బౌలర్ల విభాగంలో బుమ్రా, హర్షిత్ రాణా, సిరాజ్/ ఆకాష్ దీప్ ఆడతారని తెలుస్తోంది.న్యూజిలాండ్ జట్టుతో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్లో వైట్ వాష్ కు గురైన నేపథ్యంలో.. టీమిండియా ఆస్ట్రేలియా సిరీస్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. ముఖ్యంగా జట్టు కూర్పు విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగంలో వైవిధ్యాన్ని ప్రదర్శించే ఆటగాళ్లకు అవకాశం ఇవ్వనున్నది. ఆస్ట్రేలియా సిరీస్ లో సత్తా చాటితేనే భారత జట్టుకు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్స్ లో తలపడేందుకు అవకాశం ఉంటుంది. అందువల్లే యువ ఆటగాళ్లకు చోటు కల్పించారు. ధ్రువ్ జురెల్, ఆకాష్ దీప్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లకు ఇదే తొలి ఆస్ట్రేలియా సిరీస్. ఈ సిరీస్ లో సత్తా చాటితే వారికి తిరుగు ఉండదు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ కుటుంబ అవసరాల నేపథ్యంలో తొలి టెస్ట్ కు దూరమయ్యాడు. ఫలితంగా వైస్ కెప్టెన్ గా ఉన్న బుమ్రా కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. అతడి సారథ్యంలో టీమిండియా తొలి టెస్ట్ లో ఆస్ట్రేలియాను ఎదుర్కొంటుంది. గతంలో బుమ్రా కెప్టెన్సీలో భారత్ ఒక టెస్ట్ ఆడింది. అప్పుడు ఓడిపోయింది. 2022 లో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్లో భారత్ ఏడు వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ చేతిలో ఓటమిపాలైంది. మళ్లీ రెండు సంవత్సరాల తర్వాత బుమ్రాకు జట్టుకు నాయకత్వం వహించే అవకాశం లభించింది.



# వరల్డ్‌కప్ మ్యాచ్‌లను తలపించేలా తలపడుతున్న జట్లు

ప్రపంచ కప్ ఫుట్‌బాల్ 2026లో జరుగనుంది. ఇందులో తలపడేందుకు ఫీఫా ఆధ్వర్యంలో క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. వరల్డ్ కప్ మ్యాచ్‌లను తలపించేలా క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. దీంతో క్రీడాభిమానులు పండుగ చేసుకుంటున్నారు. తాజాగా మాజీ చాంపియన్ అర్జంటీనా, పెరూ జట్ల మధ్య క్వాలిఫయింగ్ మ్యాచ్ జరిగింది. ఇందులో 1%-%0లో అర్జంటీనా విజయం సాధించింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను అభిమానులు మస్తుగా ఎంజాయ్ చేశారు. బ్యూనస్ ఎయిర్స్‌లో లా బొంబొనెరా స్టేడియంలో ఈ జట్లు తలపడ్డాయి. ఈ విజయం యునైటెడ్ స్టేట్స్, మెక్సికో మరియు కెనడాలో జరిగే 2026 ప్రపంచ కప్‌లో లియోనెల్ మెస్సీ జట్టుకు దాదాపు స్థానం ఖాయమైంది. ఈ మ్యాచ్ అద్యంతం ఉత్కఠగా సాగింది. ఇందులో 55వ నిమిషయంలో అర్జంటీనా ఆటగాడు మెస్సీ పెనాల్టీ ఏరియాలో బంతిని క్రాస్ చేసి మార్టినెజ్‌కు మ్యాచ్‌లో స్పష్టమైన అవకాశాలను అందించాడు. అర్జెంటీనా 12 మ్యాచ్‌ల్లో 25 పాయింట్లతో దక్షిణ అమెరికా క్వాలిఫైయింగ్‌లో అగ్రస్థానంలో ఉంది. ఈ ఓటమితో పెరూ రౌండ్ రాబిన్ పోటీలో ఏడు పాయింట్లతో 10వ మరియు చివరి స్థానంలో నిలిచింది. మార్టినెజ్ గోల్ చేసే వరకు, అర్జెంటీనాకు అత్యుత్తమ అవకాశం 21వ నిమిషంలో, స్ట్రైకర్ జూలియన్ అల్వారెజ్ పెరువియన్ గోల్ కీపర్ కుడి పోస్ట్‌ను కొట్టాడు. గురువారం పరాగ్వేలో తన జట్టు 2%-%1 తేడాతో ఓటమి పాలైనట్లు మెస్సీ మరోసారి నిరాడంబరమైన ప్రదర్శన చేశాడు. మంగళవారం కూడా, ఈక్వెడార్ ఏడవ నిమిషంలో ఎన్నర్ వాలెన్సియా చేసిన గోల్‌తో కొలంబియాపై 1%-%0తో గెలిచింది, దీనిలో అతను గోల్ చేయడానికి ముందు ముగ్గురు ఆటగాళ్లను డ్రిబుల్ చేశాడు. ఈక్వెడార్ 34వ నిమిషంలో డిఫెండర్ పియరో హింకాపియేను రెడ్ కార్డ్‌తో కోల్పోయింది, అయితే విజయం కోసం ఆగిపోయింది.ఇక అంతర్జాతీయ ప్లేఆఫ్‌లో బెర్త్‌ను ఖాయం చేసుకున్న రీజియన్ క్వాలిఫైయింగ్‌లో ఏడవ స్థానం కోసం పోరాడే జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బొలీవియా మరియు పరాగ్వే 2%-%2తో డ్రా చేసుకున్నాయి. ఈ ఏడాది ఈ ప్రాంతంలో చెత్త ప్రదర్శన కనబరిచిన జట్లలో ఒకటైన చిలీ కొంత పోరాట పటిమను ప్రదర్శించి 4%-%2తో వెనిజులాను ఓడించింది. ఆతిథ్య జట్టులో ఎడ్వర్డో వర్గాస్ (20), టోమస్ రింకన్ (ఓన్ గోల్, 29), లూకాస్ సెపెడా (38 మరియు 47) గోల్స్ చేశారు. వెనిజులాకు జెఫెర్సన్ సవారినో (13), రూబెన్ రామిరేజ్ (22) గోల్స్ చేశారు.



# ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు

హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్స్ ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది 'ది లయన్ కింగ్'. ఈ క్రేజీ ప్రాజెక్టుకు ప్రీక్వెల్‌గా వస్తోంది 'ముఫాసా: ది లయన్ కింగ్'. ఇక ఈ మూవీ తెలుగు వర్షెన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు వాయిస్ ఓవర్ అందించిన విషయం తెలిసిందే. ఈ మూవీ డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. మహేశ్ తాజాగా ఎక్స్‌లో 'హకునా.. మటాటా' అంటూ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మరో నెల రోజుల్లో ఈ మూవీ రిలీజ్ కాబోతోందని.. ముఫాసాను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ రాసుకొచ్చారు. ఈ మేరకు ట్రైలర్‌ను ఈ ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం మహేశ్ ట్వీట్ వైరల్‌గా మారింది.






# రామ్‌పోతినేని సరసన నటిస్తున్న భాగ్య శ్రీ బోర్సే

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. 22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.





# చైనాలో విజయ్ సేతుపతి చిత్రం మహారాజ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ. కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్సలలో విడుదల కానుంది. చైనా

# ఓటీటీ ప్లాట్‌పాంపైకి ఒకేసారి ఇద్దరు హీరోయిస్టు

## ఆ ఇద్దరు భామలపై విరుచుపడ్డ నెటిజన్లు

సమంత, నయనతార ఇద్దరు టాప్ హీరోయిన్లే. ఇద్దరినీ తమ తమ అభిమానులు సౌతిండియా లేడీ సూపర్ స్టార్‌లుగా పిలుచుకుంటారు. అంత బాగానే ఉంది కానీ.. తాజాగా ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు టాప్ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో ఒకరు వెబ్ సిరీస్‌తో మరొకరు డాక్యుమెంటరీతో ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ రెండిటికి పబ్లిసిటీ పీక్‌లో లభించిన రిజల్ట్ మాత్రం గొప్పగా రాలేదు. ఈ నేపథ్యంలోనే నెటిజన్లు ఈ ఇద్దరి భామలపై విరుచుకుపడుతున్నారు. ఇంతకీ ఏమైందంటే.. సమంత మయోసైటిస్‌తో ఆవేదన చెందుతూ సోషల్ మీడియాలో హైలెట్‌గా నిలుస్తున్న సమయంలోనే 'సిటాడెల్ హనీ బన్నీ' సిరీస్‌తో ముందుకొచ్చింది. అయితే ఈ సిరీస్ పెద్దగా ఎలాంటి ఇంపాక్ట్ చూపలేక పోయింది. అనారోగ్య సమస్యలున్నా సమంత ఈ సిరీస్ కోసం ఫిజికల్‌గా ఎంతో కష్టపడి పోరాట సన్నివేశాలను చేసింది. కానీ, సమంత చేసిన ఫైట్స్ సీన్స్ కంటే ఇందులోని ఆమె వరణ్ ధావన్‌తో కలిసి నటించిన ఒకటిరెండు రొమాంటిక్ సన్నివేశాల గురించిన ప్రస్తావనే ఎక్కువగా జరిగింది. దీంతో కొందరు సమంతని పబ్లిసిటీ ఫుల్, రిజల్ట్ నిల్ అంటూ ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు, ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న నయనతారకి కూడా సేమ్ పరిస్థితి ఏర్పడింది. ధనుష్ కాంట్రవర్సీతో అందరి దృష్టి ఆమెపై పడింది. ఈ నేపథ్యంలోనే ఆమె నెట్ ఫ్లిక్స్ డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' రిలీజ్ అయ్యింది. దీనికి పలు సెలబ్రిటీలు మద్దతు తెలిపిన క్రిటిక్స్, ఆడియెన్స్ మాత్రం తీసి అవతల పడేశారు. అసలు పెళ్లి క్యాసెట్‌ను ఓటీటీకి అమ్మాలన్న చీప్ ఆలోచన నయనతారకు ఎందుకు వచ్చిందని నెటిజెన్స్ ట్రోల్ చేస్తున్నారు.







# సుమంత్ పెళ్లి కామెంట్ల.. మీనాక్షి చౌదరి రియాక్షన్

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ లీడింగ్‌లో కొనసాగుతోంది మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఈ భామ అక్కినేని సుశాంత్‌ను పెళ్లి చేసుకోబోతుందని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చేసింది. మెకానిక్ రాకీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా ఈ విషయమై మాట్లాడుతూ.. తాను కూడా ఈ పుకార్లను విన్నానని చెప్పింది. వెడ్డింగ్ అంటూ వస్తోన్న వార్తలను కొట్టిపారేస్తూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని స్పష్టం చేసింది. అంతేకాదు సలార్ 2లో తాను భాగస్వామ్యం అవుతున్నట్టు వస్తున్న వార్తల్లో కూడా నిజం లేదని చెప్పింది. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఏదైనా ముఖ్యమైన విషయముంటే అందరితో షేర్ చేసుకుంటానంది. మీనాక్షి చౌదరి ఇటీవలే మట్కాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ భామ మరోవైపు వెంకటేశ్-అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written